- ఐఎస్‌బి విద్యార్థులు రాష్ట్రంలో పనిచేయాలి
- అద్భుతమైన నాలెడ్జ్ ఇస్తాం
- ఐఎస్‌బి లీడర్‌షిప్ సమ్మిట్‌లో సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశానికి హైదరాబాద్‌ను రోల్‌మోడల్‌గా నిలపడమే లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అన్నారు. ఇతర రాష్ట్రాలు పట్టణాలలో తాను హైదరాబాద్‌ను పోల్చుకోనని, తన పోటీ న్యూయార్క్, లండన్, పారిస్, టోక్యో, సియోల్‌తోనే అని చెప్పారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఎస్ఎస్‌బి) క్యాంపస్‌లో ఆదివారం జరిగిన లీడర్‌షిప్ సమ్మిట్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ఎస్‌బిలో చదువు పూర్తయిన విద్యార్థులు తప్పనిసరిగా తెలంగాణలో కనీసం రెండు, లేదా మూడేళ్లు పనిచేయాలని కోరారు. ప్రభుత్వం వారికి కార్పొరేట్ కంపెనీల తరహాలో మంచి జీతాలు ఇవ్వలేకపోయినా, జీవితాని సరిపడా సవాళ్లు, లక్ష్యసాధన అనుభవమను అందిస్తామన్నారు. ఒలింపిక్స్‌లో స్వర్ణపతకాలు గెలవడమే లక్ష్యంగా తాము క్రీడాకారుల్ని తీర్చిదిద్దాలని భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అనేక రంగాల్లో అద్భుతమైన వ్యాపార అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోనేందుకు ఐఎస్‌బి విద్యార్థులు కృషి చేయాలని కోరారు. జీవితంలో సవాళ్లు, త్యాగాలు లేకుండా గొప్ప విజయాలు సాధించే నాయకులుగా ఎదగలేమని చెప్పారు. మంచి నాయకుడికి ధైర్యం, త్యాగం, సమయస్ఫూర్తి ఉండాలని అన్నారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, మన్మోహన్‌సింగ్, పీవీ నరసింహారావు వంటి మహానేతల జీవితాలను అధ్యయనం చేస్తే వారు డబ్బు, సమయం, వ్యక్తిగత జీవితం సహా అనేక త్యాగాలు చేశారనీ, అదే సమయంలో వారిలోని ధైర్యం, తెగువ కూడా మనకు కనిపిస్తాయని ఉదహరించారు. సమస్యలపై ప్రజలతో మమేకం అయ్యేందుకు నాయకుడు ఎప్పుడూ సిగ్గుపడకూడదని, నిత్యం వారితో సంబంధాలు పెట్టుకోవాలని, పేదలు, ధనికులు, చిన్నా, పెద్దా అన్న భేదం లేకుండా సమాన గౌరవం ఇస్తూ స్నేహ భావంతో అందరినీ కలుపుకుపోవాలని దిశానిర్దేశం చేశారు. ఎఐబి విద్యార్థులు హైదరాబాద్, తెలంగాణతో పాటు న్యూ ఇండియాకు బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని కోరారు. తెలంగాణను ఒక బ్రిలియన్ డాలర్ జిడిపి ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, దానికోసం హైదరాబాద్‌లోని 600 బిలియన్ డాలర్ల నగరంగా మార్చాలనేదే తమ లక్ష్యమని వివరించారు. ఎఐబి విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలు, సామాన్య ప్రజలతో తెలంగాణ, హైదరాబాద్ గురించి మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని, గచ్చిబౌలిలో సోర్స్టీ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సౌత్ కొరియా వంటి చిన్న దేశం ఒలింపిక్స్‌లో అనేక పతకాలు సాధించిందనీ, ఇంత పెద్ద భారతదేశం ఒక్క బంగారు పతకం కూడా సాధించలేకపోయిందన్నారు. అందుకే తెలంగాణ నుంచే దేశానికి ఈసారి ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించాలనే కసి, పట్టుదలతో పనిచేస్తున్నామని చెప్పారు.

కార్మిక వర్గాన్ని ఐక్యంగా నిలబెట్టటమే తక్షణ కర్తవ్యం

- కేంద్ర ప్రభుత్వ విధానాలను నిలువరించాలి
- టియుసిఐలో ఐఎఫ్‌టియు విలీనం
- టియుసిఐ జాతీయ ఉపాధ్యక్షులు అలీక్ చక్రవర్తి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కార్మిక వర్గాన్ని ఐక్యంగా నిలబెట్టటమే ట్రేడ్ యూనియన్ తక్షణ కర్తవ్యమని టియుసిఐ జాతీయ ఉపాధ్యక్షులు అలీక్ చక్రవర్తి అన్నారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ)లో ఐఎఫ్‌టియు విలీనమైన సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోనిసుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక చట్టాలను సవిసీకరణ చేస్తున్నామనే సాకుతో 29 కార్మిక, ప్రయోజన సంక్షేమ చట్టాలను "4 లేబర్ కోడ్‌లు"గా మార్చిన కేంద్ర ప్రభుత్వం... కార్మిక హక్కులను హరించేయకు యత్నించిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేస్తేనే సహించని అనేక యజమాన్యాలు నేటికీ దేశంలో ఉన్నాయని చెప్పారు. తమిళనాడులోని శాంసంగ్ కంపెనీ కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకుంటే వారిని విధులోకి తొలగించారని గుర్తు చేశారు. ఆ విధంగా ప్రభుత్వాలు యజమాన్యాలకు వత్తాసుగా మారి, కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న నేపథ్యంలో ఆ వర్గం మరింత ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరముందని ఆయన పిలుపునిచ్చారు. టియుసిఐ జాతీయ ఉపాధ్యక్షులు ఉమాకాంత్ మాట్లాడుతూ తెలంగాణలోని అనేక రంగాల్లో పనిచేస్తున్న ఐఎఫ్‌టియూ... టియుసిఐ విలీనం కావటం ఆహ్వానించదగినదన్నారు. ప్రస్తుతం దేశంలోని కార్మికులు చాలీచాలని జీతభత్యాలు, భద్రతలేని బతుకులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమజీవులకు సరైన భద్రత, శ్రమకు తగ్గ వేతనాలు, హక్కుల అమలు కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆ పోరాటాలు సంఘటితంగా ఉంటేనే ప్రభుత్వాలు తలొగ్గుతాయని నొక్కి చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ...కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో కార్మికవర్గం మరింత ఐక్యంగా, సమరశీలంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరమున్నదని సూచించారు. ఇందుకోసం ట్రేడ్ యూనియన్లు వారిని మరింత చైతన్యపరచాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. ఎఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో టియుసిఐ జాతీయ కార్యదర్శి దేవప్రత శర్మ, ఎఫ్‌టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం, ఎఎటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్, హెచ్ఎంస్ రాష్ట్ర కార్యదర్శి రెబ్బా రామారావు తదితరులు పాల్గొని ఐక్య ఉద్యమాల ప్రాధాన్యతను వివరించారు.

18 తీర్మానాలు ఆమోదం

- ముగిసిన సిపిఎం వికారాబాద్ జిల్లా మహాసభ
- జిల్లా నూతన కార్యదర్శిగా ఆర్.మహిపాల్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ కేంద్రంలో రెండ్రోజులుగా జరుగుతున్న సిపిఎం జిల్లా మహాసభలు ఆదివారం ముగిశాయి. కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కె శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ మహాసభలో 18 తీర్మానాలు ప్రవేశపెట్టారు. పార్టీ జిల్లా కార్యదర్శిగా ఆర్.మహిపాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బిలేకరుల సమావేశంలో మహిపాల్ మాట్లాడుతూ.. కార్మిక, కర్షకుల సమస్యల పరిష్కారానికి పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాడుతామన్నారు. పోడు భూములు సాగులో ఉన్న గిరిజనులు, గిరిజనేతరులకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దళిత, గిరిజనులపై కుల వివక్ష దాడులు, దౌర్జన్యాలు అరికట్టాలని తెలిపారు. ధరణి పోర్టల్ సవరించి జిల్లాలో భూ సమస్యలు పరిష్కరించాలని, భూ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వ ప్రస్తుత మార్కెట్ ధరకు సవరించి కొంత శాతం నష్టపరిహారం చెల్లించాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి, కొడంగల్- నారాయణపేట ఎత్తిపోతల పథకం పనులు వేగవంతం చేయాలని కోరారు. తాండూరులో కంది బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. సిపిఎం నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ పోరాటాలకు సిద్ధమవుతుందన్నారు. మహాసభలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా నూతన కమిటీ : సిపిఎంవికారాబాద్ జిల్లా నూతన కమిటీ కార్యదర్శిగా ఆర్ మహిపాల్, కమిటీ సభ్యులుగా ఎం వెంకటయ్య వి రామకృష్ణ, కె శ్రీనివాస్, బుగ్గప్ప, చంద్రయ్య, సుందర్య, సత్యనారాయణ, మంగమ్మ, నరసమ్మ, నవీన్ కుమార్‌ను ఎన్నుకున్నారు.

చికెన్ బిర్యానీలో కప్ప..

- ఆలస్యంగా వెలుగులోకి..

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలోని ప్రభుత్వ ఐఐబి విద్యాసంస్థ మెస్‌లో విద్యార్థులు తినే చికెన్ బిర్యానీలో కప్ప దర్శనమయ్యింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐఐబీలోని విద్యార్థులు ఈ నెల 16వ తేదీన కాలేజీలోని మెస్‌లో భోజనం చేస్తున్న సమయంలో బిర్యానీలో కప్ప కనిపించింది. దాంతో విద్యార్థులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. వెంటనే ఈ విషయాన్ని కాలేజీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో విద్యార్థులు ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ప్రతిష్ఠాత్మక ఐఐబిలో విద్యార్థులకు ఇలా కప్ప ఆహారం అందించడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

29 జిఒను రద్దు చేయాల్సిందే...

- హైదరాబాద్‌లో ప్రతుల దహనం
- గ్రూప్-1 అభ్యర్థులపై లాఠీఛార్జీకి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఖండన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గ్రూప్-1 అభ్యర్థులకు నష్టం చేసే జిఒ నెంబర్ 29ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాల్సిందేనని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీలు డిమాండ్ చేశాయి. ఆదివారం హైదరాబాద్‌లోని ఆర్టీసి క్రాస్‌రోడ్‌లో 29 జిఒ ప్రతుల దహనం కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షలో ప్రస్తుతం అవలంబిస్తున్న 29 జిఒ ప్రకారం జనరల్ కోటాలో ఎంపికైన రిజర్వుడు అభ్యర్థులను జనరల్ కోటాలో పరిగణించకుండా రిజర్వుడు కోటాలోనే పరిగణించడంతో రిజర్వుడు అభ్యర్థులు నష్టపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో 55 జిఒ ప్రకారమే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కోర్టు కేసులేకుండా అభ్యర్థులందరీ సమస్యలు పరిష్కరించి పకడ్చుందీగా నిర్వహించాలని కోరారు. యూపీఎస్సీ తరహాలోనే ప్రిలిమ్స్ హాల్ టికెట్ నెంబర్తోనే మెయిన్స్ ఆన్సర్ బుక్‌లెట్లపై ముద్రించి పరీక్ష నిర్వహించాలని సూచించారు. 29 జిఒను రద్దు చేయాలని కోరుతూ పోరాటం చేస్తున్న అభ్యర్థులను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులు, పోలీసులు లాఠీఛార్జీ చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ప్రశ్నిస్తున్న వారిపై నిర్బంధాలు ప్రయోగించకుండా సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రూప్-1 అభ్యర్థులకు నష్టం చేసే విధంగా ఉన్న 29 జిఒను తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దామెర హమ్మీజాబ్, ఎండి జావేద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు జె రమేష్, డివైఎఫ్ఐ నాయకులు రవి, పిరేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచే గ్రూప్-1 మెయిన్స్

- హెచ్ఎండిఎ పరిధిలో 27 వరకు పరీక్షలు
- ఉత్కంఠకు తెరదించిన ప్రభుత్వం
- ఉద్రిక్త పరిస్థితుల్లో వాయిదా చేయకుండా ముందుకే
- పరీక్షా కేంద్రాల వద్ద పోలీసుల పటిష్ట బందోబస్తు
- హాజరు కానున్న 31,383 మంది అభ్యర్థులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారమే సోమవారం నుంచి యథాతథంగా జరగనున్నాయి. హెచ్ఎండిఎ పరిధిలో ఈ నెల 27వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. అయితే, గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలపై చివరి వరకు ఉత్కంఠ కొనసాగింది. ఈ పరీక్షలను వాయిదా వేయాలనీ, 29 జిఒను రద్దు చేయాలని అభ్యర్థులు శనివారం పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ సమయంలో గ్రూప్-1 పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయా? లేదా? అన్నది చర్చనీయాంశంగా మారింది. మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, అధికారులు, న్యాయ నిపుణులతో అర్ధరాత్రి వరకు చర్చలు జరిగాయి. ఆదివారం ప్రభుత్వం కీలకమైన ప్రకటన చేస్తుందంటూ ప్రచారం జరిగింది. కానీ ఆదివారం రాత్రి వరకు ఎలాంటి ప్రకటన వెలువడ లేదు. ఇంకోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా చేస్తున్నట్టుగానీ, 29 జిఒను రద్దు చేస్తున్నట్టు, లేదంటే సవరిస్తామంటూ ఎలాంటి ప్రకటనను అటు ప్రభుత్వం, ఇటు టిజిపిఎస్సీ ఇవ్వలేదు. అనేక ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా, అభ్యర్థులు ఆందోళన చేస్తున్నా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను నిర్వహించడానికే ప్రభుత్వం మొగ్గు చూపింది. దీంతో ఉత్కంఠకు తెరపడింది. సోమవారం నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతాయి. రాష్ట్రంలో 2011 తర్వాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ఇప్పుడే జరుగుతున్నాయి. దీంతో అత్యంత పకడ్చుందీగా నిర్వహించేందుకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్సీ) ఏర్పాట్లు చేసింది. ఏ విధమైన పొరపాట్లకు తావు లేకుండా, అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నది. ఇంకోవైపు అభ్యర్థుల ఆందోళనల నడుమ పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. నిహూ సీలింగ్ తో పరీక్షలు జరగబోతున్నాయి. హైదరాబాద్‌లో ఎనిమిది, రంగారెడ్డిలో 11, మేడ్చల్ మల్కాజిగిరిలో 27 కలిపి మొత్తం 46 పరీక్షా కేంద్రాల్లో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను నిర్వహిస్తున్నారు. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఈ ఏడాది ఫిబ్రవరి 19న గ్రూప్-1 నోటిఫికేషన్‌ను టిజిపిఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-1 ప్రిలిమినరీ రాతపరీక్షను జూన్ తొమ్మిదిన నిర్వహించింది. ఈ పరీక్షకు 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, 3.02 లక్షల మంది హాజరయ్యారు. వారిలో 31,383 మంది అభ్యర్థులు గ్రూప్-1 మెయిన్స్‌కు ఎంపికయ్యారు. ప్రతిపరీక్షకేంద్రం వద్ద చీఫ్ సూపరింటెండెంట్ రూమ్, పరిసర ప్రాంతాల్నిరంతరిలోనూ సిసి టివిలను ఏర్పాటు చేసి అధికారులు పర్యవేక్షిస్తున్నారు. టిజిపిఎస్సీ కార్యాలయంలో పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించేందుకు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకు ప్రత్యేక నిబ్బందిని నియమించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయి. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులకు అనుమతి ఉంటుంది.

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) AT GOOTY

I.A.No. 231 of 2023 in O.S.No.205 of 2017

Between

D.Jagan Mohan ...PETITIONER-PLAINTIFF

Vs

Benaka Pedda Venkata Reddy & others ...RESPONDENTS-DEFENDANTS

PUBLIC NOTICE TO RESPONDENT-DEFENDANT No.2

To,

R.2) Fr. Francis D'Cruz, S/o. Ignatius D'Cruz, aged about 85 years, opp: Saint Thomas High School, Gopalapeta Road, Wanaparthi District, Telangana State.

Where as the plaintiff filled the above suit for declaration of his right of the suit schedule property and for possession of the same. You are defendant no.2 is hereby directed to appear before the court on dated: **23.10.2024 at 10:30 AM** and to file your objection if any otherwise you will be deemed to be set ex-parte.

By the order of the Hon'ble court.

R. RAMA GOPAL

Advocate for the plantiff

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) AT GOOTY

I.A.No. 232 of 2023 in O.S.No.205 of 2017

Between

D.Jagan Mohan ...PETITIONER-PLAINTIFF

Vs

Benaka Pedda Venkata Reddy & others ...RESPONDENTS-DEFENDANTS

PUBLIC NOTICE TO RESPONDENT-DEFENDANT No.2

To,

R.2) Fr. Francis D'Cruz, S/o. Ignatius D'Cruz, aged about 85 years, opp: Saint Thomas High School, Gopalapeta Road, Wanaparthi District, Telangana State.

Where as the plaintiff filled the above suit for declaration of his right of the suit schedule property and for possession of the same. You are defendant no.2 is hereby directed to appear before the court on dated: **23.10.2024 at 10:30 AM** and to file your objection if any otherwise you will be deemed to be set ex-parte.

By the order of the Hon'ble court.

R. RAMA GOPAL

Advocate for the plantiff

గ్రూప-1పై బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కు

- విద్యార్థుల్లో లేనిపోని అపోహల సృష్టి
- ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్ బ్యూరో : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల విషయంలో బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కు అయ్యి విద్యార్థుల్లో లేనిపోని అపోహలను సృష్టిస్తున్నాయని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. నిరుద్యోగ అభ్యర్థులను ఆ రెండు పార్టీలూ తప్పుదోవ పట్టిస్తున్నాయన్నారు. దీన్ని బిడ్డగా భరోసానిస్తున్నా గ్రూప్-1 పోస్టుల ఎంపిక ప్రక్రియలో ఎక్కడా రిజర్వుడు కేటగిరీకి అన్యాయం జరగదని నొక్కిచెప్పారు. జిఒ 29తో నష్టం అనేది అపోహ మాత్రమేనని స్పష్టం చేశారు. ఉద్యోగాల భర్తీ విషయంలో బిఆర్ఎస్, బిజెపిలు నాయకులు ఏ మొహం పెట్టుకుని ధర్నాలు చేస్తున్నారని ప్రశ్నించారు. నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పదేండ్ల కాలంలో ఎన్ని ఉద్యోగాలు కల్పించారో చెప్పాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఒక్క గ్రూప్-1 పోస్టునైనా భర్తీ చేశారా? అని ప్రశ్నించారు. పదేండ్ల కాలంలో ఇచ్చిన ఉద్యోగాల నోటిఫికేషన్లను కూడా పరీక్షలను సక్రమంగా నిర్వహించలేదని విమర్శించారు. ఇంటర్‌మీడియట్ ఫలితాలు కూడా సరిగా ఇవ్వనివారిని తమ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని. దేశవ్యాప్తంగా మోదీ సర్కారు విధానాలతో నిరుద్యోగ సమస్య ఉద్యోగావకాశాలు తగ్గుతున్నాయని చెప్పారు.

జాయింట్ ఇ-వేలం అమ్మకం ప్రకటన

IBC, 2016 క్రింద గోయింగ్ కన్సర్న్‌గా మరియు SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4) ప్రకారం సంబంధిత రూల్స్ 8(6) & 9 తో చదవండి సెక్యూరిటీ ఎసిఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 ప్రకారం చిత్రమం కోసం ఇ-వేలం అమ్మకపు ప్రకటన

కార్పొరేట్ డెటార్: M/s.ఎతినిక్ టొబాక్ (ఇండియా) లిమిటెడ్ (లిక్విడేషన్‌లో కలదు)

పక్షిగత హామీదారులు/తనఖాదారులు: శ్రీ తాతిశెట్టి మురళి మోహన్ మరియు శ్రీమతి వెంకటరమణ

లిక్విడేటర్ చిరునామా: డి.నెం.6-23-6/A, జయి టవర్స్, 05 వ లైను, 04 వ క్రాస్ రోడ్డు, అరండల్‌పేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522 002, ఇండియా

లిక్విడేటర్: కాకి శ్రీనివాస్, (IBBI Registration: IBBI/IPA-003/IPA-ICAI-N-00023/2019-2020/12840).

సంప్రదించండి నెం. +91 8008022887; Email: cirp.ethnictobacco@gmail.com, srinivaskashyap111080@gmail.com

మరియు

సెక్యూర్డ్ క్రెడిటర్స్, తరపున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (స్ట్రస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ-2, హైదరాబాద్, శ్రీమతి ఇ.రాధిక, చీఫ్ మేనేజర్, సంప్రదించండి: 8985622824; E-mail: sbi.18359@sbi.co.in

IBC కోడ్, 2016 క్రింద లిక్విడేషన్ ప్రక్రియలో భాగమైన ఆస్తుల తిక్విడేషన్ కారిపొందినవి సంబంధిత నిబంధనలతో చదవండి, IBC కోడ్, 2016 ప్రకారం మరియు సెక్యూర్డ్ క్రెడిటర్స్ అంగీకారం ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, సిండికేట్ బ్యాంక్ మరియు బిఎస్ఇ ఇండియన్ బ్యాంక్‌లకు బకాయిలుగా పట్టికలో పేర్కొనబడిన మొత్తం M/s.ఎతిక్స్ టొబాక్ (ఇండియా) లిమిటెడ్ (నన్ లిక్విడేటెడ్) కూడా మే మరియు సెప్టెంబర్ కొరకు కార్పొరేట్ దివాళాతనం మరియు పరిష్కార వేదికలలో (కార్పొరేట్ దివాళాతనం పరిష్కార ప్రణాళిక ఇ-వేలం ప్రకటన నోటీసు ఇష్యూచేయబడింది మరియు సదరు స్థిరాస్తుల కొరకు సెక్యూర్డ్ ఎసిఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 క్రింద రూల్స్ 8(6)&9 తో జతచేయబడిన సెక్షన్ 13(4) క్రింద 22-08-2019 తేదీన జప్తును స్వాధీనం చేసుకోబడింది. ఆస్తులను "ఎక్కడ ఉంది అక్కడే", "ఏలా ఉంది అలానే", "ఏది ఉందో అదే" మరియు "నమకము లేకుండా" పద్ధతిలో 22-11-2024 ఇ-వేలం ప్రక్రియలో విక్రయించబడునని తెలుపుతున్నాము. ప్రతిపాదిత ఇ-వేలం వివరాలు ఈ కింద పేర్కొనబడినవి.

పరామర్శకు: గుంటూరు జిల్లా, తుమ్మలపాలెం గ్రామములో 5 ఎకరాల 80 సెంట్లలో నిర్మించిన ఇండస్ట్రియల్ యూనిట్ లోని షెడ్స్ మరియు మెషినరీ మరియు స్థిరాస్తులతో కూడిన

స్థిరాస్తులు

క్ర.సం.	రాయస్మెంట్ నెం.	శక్తి యమదనం పేరు	విస్తీర్ణము	చిరునామా
1	సర్వేయర్ డైరెక్షన్: 3196/2006 తేదీ. 17-10-2006 లీజు డీడ్: 2148/2010 తేదీ. 23-01-2010	శ్రీ తాతిశెట్టి మురళీమోహన్ తండ్రి తాతిశెట్టి నరసింహరావు	5 ఎకరాలు	డి.నెం.5/1, తుమ్మలపాలెం (గ్రా) జిం, ప్రకాశం నగర్ డివిజన్, గుంటూరు జిల్లా. స్థలమునకు హద్దులు: తూర్పు: నల్లూరు దొంగ; దక్షిణం: నల్లూరు దొంగ (కొండేటి దొంగ); పడమర: నరసమ్మ వెంకటయ్యల & కుతరులు; ఉత్తరం: నల్లూరు దొంగ.
2	సర్వేయర్ డైరెక్షన్: 4218/2008 లీజు డీడ్: 1372/2009 తేదీ. 05-06-2009 రిజిస్ట్రేషన్ డీడ్: 825/2019 తేదీ. 14-06-2019	శ్రీమతి తాతిశెట్టి వెంకట రమణ, భర్త: తాతిశెట్టి నరసింహరావు	1 ఎకరం 30 సెంట్లు	డి.నెం.5/1, తుమ్మలపాలెం (గ్రా) జిం, ప్రకాశం నగర్ డివిజన్, గుంటూరు జిల్లా. స్థలమునకు హద్దులు: తూర్పు: తాతిశెట్టి మురళీమోహన్ యొక్క స్థలము బౌండరీ; దక్షిణం: నల్లూరు దొంగ బౌండరీ; పడమర: తాతిశెట్టి నరసింహరావు బౌండరీ; ఉత్తరం: నల్లూరు దొంగ బౌండరీ.
3	సర్వేయర్ డైరెక్షన్: 3507/2006 తేదీ. 22-11-2006 లీజు డీడ్: 1373/2009 తేదీ. 05-06-2009 రిజిస్ట్రేషన్ డీడ్: 1826/2019 తేదీ. 14-06-2019	శ్రీమతి తాతిశెట్టి వెంకట రమణ, భర్త: తాతిశెట్టి నరసింహరావు	2 ఎకరాలు	డి.నెం.5/1, తుమ్మలపాలెం (గ్రా) జిం, ప్రకాశం నగర్ డివిజన్, గుంటూరు జిల్లా. స్థలమునకు హద్దులు: ఉత్తరం: తాతిశెట్టి మురళీమోహన్ యొక్క స్థలము బౌండరీ; దక్షిణం: నల్లూరు దొంగ (కొండేటి దొంగ); తూర్పు: బసవమ్మ వెంకటయ్యల; పడమర: నల్లూరు దొంగ.
4	సర్వేయర్ డైరెక్షన్: 504/2009 తేదీ. 23-09-2009 లీజు డీడ్: 4827/2010 తేదీ. 27-09-2010	శ్రీ తాతిశెట్టి మురళీమోహన్ తండ్రి: తాతిశెట్టి నరసింహరావు	30 సెంట్లు	డి.నెం.744, తుమ్మపాలెం (గ్రా) జిం, ప్రకాశం నగర్ డివిజన్, గుంటూరు జిల్లా. స్థలమునకు హద్దులు: ఉత్తరం: తాతిశెట్టి మురళీమోహన్ యొక్క స్థలము; దక్షిణం: నల్లూరు దొంగ; తూర్పు: నల్లూరు దొంగ; పడమర: నల్లూరు దొంగ.

పైన పేర్కొన్న మొత్తం నాలుగు ఆస్తులు వెరసి 8 ఎకరాల 60 సెంట్ల భూమి మరియు అందులో 2,92,038 చ.అ.ల నిర్మాణపు పరిధులోగల భవనములు, ఇండస్ట్రియల్ షెడ్స్‌తో సహా

రిజర్వుడ్ ధర:	రూ.50,35,00,000/- (రూపాయి కోట్ల మూడు వంద లక్షల రూపాయలు)
డిపాజిట్ చేయవలసిన బయానా:	రూ.5,03,50,000/- (అరవై కోట్ల మూడు లక్షల యాభై వేల రూపాయలు)
ఆస్తుల పాయింట్ పరామర్శించు సమయపరుచుటకు పరిధి తేదీ:	04-11-2024
సైట్ సందర్శన మరియు నమూనాల్ సందర్శించుటకు: